

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 126 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 2 మార్చి 2025 | వెల : 4/-

# అక్రమ సరఫరాపై ఉక్కుపాదం



- కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలం: సీఎం రేవంత్
- నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి
- నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది.

హైదరాబాద్

కఠినమైన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గనుల శాఖపై శనివారం జరిపిన సమీక్షలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇక గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలన్నారు.



## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు

- బ్యాగులు మోయవద్ద కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్
- కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర అంతా బ్యాగులు మోయడమే
- ఒక్క ఏడాదిలోనే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు?
- తెలంగాణను దోచుకుని రాహుల్ గాంధీ అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారు.
- కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ నిలుస్తుంది. గెలుస్తుంది

హైదరాబాద్

చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో సహా పలువరు సర్పంచ్ లు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. వారిని మాజీ మంత్రి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ మాట్లాడుతూ బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు - మిగతా3లో

## 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.?

12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు

15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.



## స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి

- భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయి
- ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోంది
- 'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు

# రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

- కేంద్రం తెలంగాణకు 10 లక్ష కోట్లు ఇచ్చింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటాం
- గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోంది
- అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించింది



హైదరాబాద్

ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో, దానిని కప్పిపుచ్చుకునేం దుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రం గత పదేళ్లలో తెలంగాణకు పది లక్షల కోట్లు ఇచ్చిందని, రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటామని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణకు ప్రాజెక్టులు, నిధుల కేటాయింపును అడ్డుకుంటు న్నానని తనపైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోందని, అభయ హస్తం పేరుతో ఆరు



## మణిపూర్ సంక్షోభం..

- జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని..
- మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందే
- మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి
- ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- హెూం శాఖ మంత్రి అమిత్ షా



## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు

- ఆ వాహనాలకు ఇంధనం బంద్..!
- కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా.
- పాత వాహణాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి

## టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదు

రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుంది

మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుంది

దోమలపెంట

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై కీలక అప్డేట్ వచ్చేసింది. సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈరోజు ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి - మిగతా3లో



# ‘స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి’



**న్యూఢిల్లీ :** భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు. తన ‘స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి’ ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన చెప్పారు. ఢిల్లీలో ఎన్ఎక్స్‌టి కాన్క్లేవ్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, భారత్ అపరిమిత సృజనల భూమిగా మారుతోందని, అందుబాటులో పరిష్కారాలు కనుగొంటున్నదని, ప్రపంచానికి వాటిని సూచిస్తోందని తెలిపారు. ఈ కాన్క్లేవ్‌లోనే ‘న్యూస్ఎక్స్ వరల్డ్’ చానెల్‌ను ఆవిష్కరించడమైంది. ‘ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది. ప్రపంచం అంతటి నుంచి ప్రజలు భారత్‌ను సందర్శించి అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నారు’ అని మోడీ తెలియజేశారు. దేశం ఇప్పుడు తయారీ కేంద్రంగా, ‘ప్రపంచ కార్ఖానా’గా ఆవిర్భవిస్తోందని ప్రధాని వెల్లడించారు. ‘దశాబ్దాలుగా భారత్‌ను తమ పెరటి విభాగంగా ప్రపంచం పరిగణిస్తుండేది. ఇప్పుడు భారత్ ప్రపంచానికి కొత్త కర్మాగారంగా మారుతోంది. మేము ఇక ఎంత మాత్రం శ్రామికశక్తి కాము, కానీ దానికి బదులు ప్రపంచ శక్తిగా మారుతున్నాం’ అని మోడీ చెప్పారు. భారత పెరుగుతున్న రక్షణ ఉత్పత్తులు తమ ఇంజనీరింగ్, సాంకేతిక బలాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయని ప్రధాని ఉద్ఘాటించారు. ‘ఎలక్ట్రానిక్స్ నుంచి ఆటోమోబైల్ రంగం వరకు ప్రపంచం భారత స్థాయిని, సత్తాను తిలకించింది. భారత్ ప్రపంచానికి కేవలం ఉత్పత్తులను సమకూరుస్తుండడమే కాకుండా గ్లోబల్ సప్లయి చైన్‌లో విశ్వసనీయ, ఆధారపడదగిన భాగస్వామిగా మారుతోంది’ అని మోడీ చెప్పారు. వివిధ రంగాల్లో భారత నాయకత్వం ఏళ్ల తరబడి కఠిన శ్రమ, వ్యూహాత్మక విధాన నిర్ణయాల ఫలితమని ప్రధాని పేర్కొన్నారు. దేశం సెమీకండక్టర్లను, విమానవాహక నౌకలను తయారు చేస్తున్నదని, ‘మఖానా’, చిరుధాన్యాలు వంటి సూపర్ ఆహారాలను, ఆయుష్ ఉత్పత్తులను, యోగాను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారని మోడీ తెలియజేశారు. భారత్ ప్రపంచానికి సున్నా సిద్ధాంతాన్ని అందజేసిన భూమి అని, అది ఇప్పుడు అపరిమిత సృజనల భూమిగా మారుతోం దని ప్రధాని చెప్పారు. ‘ప్రపంచానికి భద్రమైన, వ్యయనియంౘ తిత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ అవసరమైనప్పుడు భారత్ యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ను అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఫ్రాన్స్, యుఎఇ, సింగపూర్ వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో యుపిఐని మిళితం చేసుకుంటున్నాయి’ అని ఆయన తెలిపారు. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో భారతీయ వ్యాక్సిన్ ప్రపంచానికి దేశ నాణ్యమైన ఆరోగ్య సేవ పరిష్కారాలను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు. ఆరోగ్య సేతు యాప్ ప్రపంచ ప్రయోజనార్థం సార్వత్రిక వనరుగా మారిందని మోడీ చెప్పారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మూడవ విడత తిరిగి ఎన్నిక కావడం ప్రజల నమ్మకాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు. భారత్ నుంచి కొత్త ప్రపంచ వార్తా చానెల్ దేశ విజయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తుందనే ఆశాభావాన్ని మోడీ వ్యక్తం చేశారు.

# ఇలా చేస్తే ఇండియా నంబర్ 1 ప్రపంచ బ్యాంకు ఏం చెప్పిందంటే..



ఇండియా ధనిక దేశంగా మారాలంటే ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందాలి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా మారాలంటే భారత్ ప్రతి ఏడాది సగటున 7.8శాతం వృద్ధిని సాధించాలి. ప్రస్తుతం ఇండియాలో తలసరి స్థూల జాతీయ ఆదాయం రూ. 2.22 లక్షలుగా ఉంది. ప్రస్తుత స్థాయి నుంచి తలసరి స్థూల జాతీయ ఆదాయం 17.48 లక్షలు అంటే దాదాపు 8 రెట్లు పెరిగితేనే.. 2047 నాటికి భారతదేశం అధిక ఆదాయ దేశంగా మారుతుందని.. అందుకోసం ఈ సూత్రాలను ఆచరణలో పెట్టాలని ప్రపంచ బ్యాంకు సూచించింది.

**ఈ రంగాల్లో సమాంతరంగా అభివృద్ధి చెందితే..**

ప్రపంచంలో నెం.1 దేశంగా భారత్ మారాలంటే.. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. దేశంలో కొత్త పెట్టుబడులు పెరగాలి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలి. ఉద్యోగ అవకాశాలు ఎక్కువ సృష్టించగలగాలు. మరీ ముఖ్యంగా మౌలిక వసతులను బలోపేతం చేయాలి. రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు, డిజిటల్ కనెక్టివిటీ మెరుగుపరచడం వల్ల వ్యాపార వాతావరణం మెరుగవుతుంది. దీనితోపాటు విద్యా వ్యవస్థను ఆధునికీకరించాలి. సాంకేతిక నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరిశోధన రంగంలో పెట్టుబడులను పెంచాలి.


**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించాలి..**

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశమైన భారతదేశం 2032 నాటికి ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఇది సాకారం కావాలంటే దేశంలో ఉన్న యువశక్తిని సద్వినియోగం చేసుకుని.. కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించాలి. కార్మిక నిబంధనలను సరళీకరించి, మరింత మంది ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. ఉత్పాదకతను పెంచేందుకు తయారీ రంగాన్ని బలోపేతం చేయాలి. మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ లాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలి. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు వ్యాపార నిబంధనలను సరళీకరించాలి.

**2047 నాటికి నెంబర్ 1 కావాలంటే..**

భారత వ్యవసాయ రంగాన్ని ఆధునికంగా మార్చాలి. కొత్త సాంకేతికతలను అందుబాటులోకి తేవాలి. కర్షకులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా వ్యవస్థను మార్చాలి. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలి. ఈ మార్గంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందితే, 2047 నాటికి ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక శక్తిగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వ విధానాలు, ప్రజల భాగస్వామ్యం, పరిశ్రమల సహకారం ఉంటే, భారతదేశాన్ని ధనిక దేశంగా మార్చడం అసాధ్యం కాదు.

# మణిపూర్ సంక్షోభం.. కేంద్రం కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** సంక్షోభంలో ఉన్న మణిపూర్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని.. మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇవాళ జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా సంబంధిత ఆదేశాలను జారీ చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి. ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి అని అమిత్ షా మణిపూర్ అధికార యంత్రాంగానికి సూచించారు. మణిపూర్‌లో రాష్ట్రపతి విధింపు తర్వాత.. అక్కడి శాంతి భద్రతలపై జరిగిన తొలి సమీక్షా సమావేశం ఇదే కావడం గమనార్హం. ఈ సమావేశానికి మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఇతర ఉన్నతాధికారులు, సైన్యం.. పారామిలిటరీ తరఫున ప్రతినిధులు హాజరయ్యారు. 2023 మే నుంచి ఈ ఈశాన్య రాష్ట్రంలో తెగల వైరంలో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనేలా ప్రయత్నాలను కేంద్రం ఇప్పుడు ముమ్మరం చేసింది. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపూర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో.. ఇటీవల ఫిబ్రవరి 13వ తేదీన సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కల్లోల పరిస్థితులను ఆసరాగా చేసుకుని భద్రతా బలగాలకు చెందిన ఆయుధాలను కొందరు ఎత్తుకెళ్లారు. ఈ నేపథ్యంలో.. అక్కడి ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ భల్లా కీలక విజ్ఞప్తి చేశారు. తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్ణీత సమయంలోగా ఆయుధాలను తిరిగి ఇస్తే ఎలాంటి చర్యల ఉండవని.. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లైంగిక ఆరోపణలన్నీ నిజం కాదు: కేరళ



**కొచ్చి:** మగవారిపై లేనిపోని లైంగిక ఆరోపణలు చేసే మహిళల ఆటలు ఇకపై చెల్లవు. తప్పుడు లైంగిక ఆరోపణలు చేసేందుకు ప్రయత్నించే మహిళలపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటివారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హైకోర్టు హెచ్చరించింది. ఫిర్యాదుదారులు చేస్తున్న ఆరోపణ అబద్ధమని తేలితే వారిపై చర్యలు తీసుకోవచ్చని కోర్టు తెలిపింది. మహిళలు దాఖలు చేస్తున్న లైంగిక వేధింపుల ఫిర్యాదులన్నీ నూరు శాతం నిజమైనవి కావని, అందుకే ఇటువంటి ఫిర్యాదులపై వివరణాత్మక దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు స్వీకరించిన సందర్భంలో సంబంధిత అధికారులే కాదు, సదరు కోర్టులు కూడా చిక్కుల్లో పడతాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఒక లైంగిక వేధింపుల కేసులో నిందితుడైన కన్నూర్‌కు చెందిన యువకునికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ, జారీ చేసిన ఉత్తర్వులలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ ఎ. బదరుద్దీన్ ఈ విధంగా పేర్కొన్నారు. కొందరు మహిళలు చేసే ఫిర్యాదులు అబద్ధమని తెలిసినా, వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసు అధికారులు తటపటాయిస్తుంటారని, అటువంటి సందర్భాల్లో పోలీసులు వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొంది. అధికారుల నిర్ణయాలు సరైనవైతే కోర్టు వారి ప్రయోజనాలను కాపాడుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. తప్పుడు ఫిర్యాదుల కారణంగా బాధితులకు కలిగే హానిని ఏ విధంగానూ తీర్చలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు దశలోనే నిజానిజాలను నిర్ధారించుకోవాలని కేరళ హైకోర్టు సూచించింది.

## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు



**ఢిల్లీ :** నిత్యం తీవ్ర వాయు కాలుష్యంతో కొట్టిమిట్టాడే ఢిల్లీలో కాలుష్య నివారణ చర్యలకు శ్రీకారం చుట్టింది తాజా బీజేపీ ప్రభుత్వం. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలను బీజేపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా ఈరోజు (శనివారం) సమీక్ష నిర్వహించారు పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా. ఈ సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది ఢిల్లీ ప్రభుత్వం. పాత వాహణాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి చేయడంతో పాటు పబ్లిక్ ట్రాన్స్ ఫోర్ట్ కు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించింది. ఢిల్లీలోని అన్ని ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి యాంటీ స్మోగ్ గన్ లను ఏర్పాటు చేయడాన్ని తప్పనిసరి చేయాలని నిర్ణయం తీసుకున్నఆరు. ఢిల్లీలో కొన్ని పెద్ద హోటళ్లు, కొన్ని పెద్ద కార్యాలయం సముదాయాలు, ఢిల్లీ విమానాశ్రయం, పెద్ద నిర్మాణ స్థలాలకు వెంటనే యాంటీ స్మోగ్ ఎక్స్ ని ఇన్ స్టాల్ చేయడాన్ని తప్పనిసరి చేయనున్నారు.

**వాహనాలకు 15 ఏళ్లు దాటితే..**

ఇక 15 ఏళ్లు దాటిన వాహనాలకు ఢిల్లీ బంకుల్లో ఇంధనం నిలిపివేయనున్నారు. 15 ఏళ్ల పైబడిని వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## అసెంబ్లీలో విపక్ష నేత హోదా మాకు ఇవ్వాలి: సంజయ్ రౌత్



ముంబై: మహారాష్ట్ర శాసనసభలో తమ పార్టీకి విపక్ష నేత హోదా ఇవ్వాలని శివసేన నేత సంజయ్ రౌత్ డిమాండ్ చేసారు. మహారాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 3 నుంచి 26 వరకూ జరుగనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీలో 10 శాతం సీట్లు లేకున్నా కూడా గతంలో విపక్ష పార్టీలకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లభించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. 288 మంది సభ్యుల అసెంబ్లీలో విపక్షాల బలం సుమారు 50 వరకూ ఉన్నట్టు ఆయన తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న తమ విజ్ఞప్తికి స్పీకర్ ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శివసేన (యూబీటీ)కి 20 మంది ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్‌కు 16 మంది ఎమ్మెల్యేలు, శరద్‌పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీకి 10 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాను శివసేన (యూబీటీ) కోరితే, శాసనమండలిలో ప్రతిపక్ష హోదాను తాము కోరనున్నట్టు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతం శాసన మండలిలో శివసేన (యూబీటీ)నేత అంబదాస్ దాన్వే విపక్ష నేతగా ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీగా ఆయన పదవీ కాలం 2024 ఆగస్టుతో ముగిసింది.

మోహన్ భగవత్‌ను ఫాలో అవుతున్నాం...

ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల ముగిసిన మహాకుంభమేళాకు పార్టీ నేతలు దూరంగా ఉండటంపై మీడియా అడిగిన ప్రశ్నకు సంజయ్ రౌత్ స్పందిస్తూ, తాము ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఉదాహరణగా తీసుకున్నట్టు చెప్పారు. "మహాకుంభ్‌కు మోహన్ భగవత్ హాజరయినట్టు నేను చూడలేదు. మేము ఆయన కోసం వేచిచూశాం. అయితే ఆర్ఎస్ఎస్ సీనియర్ నేతలెవరూ అక్కడ మాకు కనిపించలేదు" అని సంజయ్ రౌత్ సమాధానమిచ్చారు.

## ఉత్తరాఖండ్: 46 మంది సేఫ్.. నలుగురి మృతి.. ఐదుగురు మిస్సింగ్



**డెహ్రాడూన్:** మంచు చరియలు విరిగిపడిన ఘటనలో నలుగురు కార్మికులు మృతి చెందినట్లు భారత సైన్యం శనివారం ప్రకటించింది. రెండో రోజు సహాయక చర్యల్లో 17 మందిని రక్షించినట్లు.. మిగిలిన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఛమోలి జిల్లాలో శుక్రవారం వేకువజామున బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ క్యాంప్ వద్ద భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 55 మంది బీఆర్‌వో కార్మికులు చిక్కుకుపోగా.. భారత సైన్యం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. మంచు వర్షంతో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే నిన్న 33 మందిని.. ఇవాళ మరో 17 మందిని భారత సైన్యం రక్షించింది. వీళ్లలో తీవ్రంగా గాయపడిన వాళ్లను జోషిమఠ్‌లోని ఆస్పత్రులకు హెలికాప్టర్‌ల ద్వారా తరలించింది. చికిత్స పొందుతూ నలుగురు మృతి చెందినట్లు తెలిపింది. ఇండో-టిబెటన్ సరిహద్దు గ్రామమైన మనాలో.. సైన్యం కదలికల కోసం రోడ్ల నుంచి మంచును తొలగించే పనుల్లో బీఆర్‌వో బృందం తలమునకలైంది. ఈ క్రమంలో.. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంచు కొండలు విరిగిపడ్డాయి. ఎనిమిది కంటైనర్‌లతో పాటు ఒక షెడ్డులో వాళ్లను మంచు చరియలు కప్పేశాయి. ఒకవైపు వర్షం.. మరోవైపు అడుగుల మేరలో పేరుకుపోయిన మంచులో మరికొన్ని ఏజెన్సీల సాయంతో సైన్యం సహాయక చర్యలు కొనసాగించింది. వీళ్లలో కొందరు ఉత్తరాఖండ్ నుంచి ఉండగా, చాలామంది బీహార్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, జమ్ము కశ్మీర్, ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లు ఉన్నారు. సహాయక చర్యలపై ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష జరుపుతున్నారు. ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తున్నామని అన్నారాయన.

# 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.?

**హైదరాబాద్:** ఈ నెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది. కాగా, తెలంగాణ సర్కార్ శనివారం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు- మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక



సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని.. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయై కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తులు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు.ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నే ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత



దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు.ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు.యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు.రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది.

అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహమే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్ ఓగ్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భా?గమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# సౌత్ హైదరాబాద్ పరుగులు

**హైదరాబాద్ :** రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసందానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించనున్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూఛర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05



కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు.రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి ఊఓఆం బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు.రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

## రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం అవుతోందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను సిద్ధాంతానికి, విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తినని, సీఎం వైఫల్యాలు, అసమర్థతను తనపైన రుద్దితే సహించబోనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రధానిని తానే ఒప్పించానని, రీజినల్ రింగ్ రోడ్డు తొలి ఫేజ్‌కు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అలాగే దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని గగ్గోలు పెడుతున్నారని, సీట్లు తగ్గిస్తామని కేంద్రం చెప్పిందా లేదా మోదీ, అమిత్ షా చెప్పారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులని, కేసీఆర్ కాంగ్రెస్‌తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ దగ్గర పనులు జరుగుతుంటే వెళ్లి రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు.

## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు




-మొదటిపేజీ తరువాయి

మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్ లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్ లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరయని అన్నారు రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.

## జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను అనుభవించిన మాలలు..



**హైదరాబాద్:** మాలలు జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎస్సీ కులాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులాలను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. ఎనిమిది మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగ మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అత్యంత విచారకరం: ఎమ్మెల్యే వంశీకృష్ణ**

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్థితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్థితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి.

# సైన్స్ ఫెర్లో అద్భుత ప్రదర్శనలు...





**చూపరులను ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభ.**

**రామయంపేట,మార్చి 01(సూర్యరేఖ)** విద్యార్థులు కేవలం చదివే కాకుండా అన్ని రంగాల్లో ముందుంటారని ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు నిరూపించారు. రామాయంపేట పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో పలు ప్రదర్శనలు,విద్యార్థుల మేజర్సుకు అద్దం పడుతున్నాయి.విద్యార్థుల ప్రదర్శించిన పలు ప్రదర్శనలు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉన్నాయి.

**ప్రకృతి సేద్యం విధానం.**

**ప్రదర్శన చూపించిన విద్యార్థిని వైష్ణవి..**

స్థానిక వివేకానంద విద్యాలయంలో మూడవ తరగతి చదువుతున్న సిహెచ్ వైష్ణవి ప్రకృతి సేద్యం పట్ల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ప్రకృతి సేద్యానికి పేడ ఏ విధంగా ఉపయోగపడుతుంది ప్రదర్శనలలో చూపడం జరిగింది. ప్రకృతి సేద్యం వల్ల ఆరోగ్యకరమైన పంటలు, కూరగాయలు పండించుకునే విధానాన్ని విద్యార్థిని చక్కగా ప్రదర్శించడం జరిగింది.

**వేస్టేజ్ తో కరెంట్ తయారీ విధానం..**

**- విద్యార్థి నీరాజాక్ష్**

వేస్టేజ్ పదార్థాలను ఉపయోగించి కరెంటు తయారుచేసుకునే విధానాన్ని విద్యార్థి నీరాజాక్ష్ ప్రదర్శనలు అద్భుతంగా చూపించడం జరిగింది. వ్యర్థాలను ఉపయోగించి కరెంట్ తయారీతోపాటు, గ్యాస్ తయారీ విధానాన్ని ప్రదర్శనలో చూపించడం జరిగింది. వ్యర్థాలను ఇలా ఉపయోగిస్తే భవిష్యత్తులో వేస్టేజ్ కూడా వృధాగా పోదని ఈ ప్రదర్శన ద్వారా తెలుస్తోంది. విద్యార్థి ప్రదర్శన చాలామందిని ఆకర్షించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నీరాజ్యాక్ష్ ను అభినందించారు.

## రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టిన వంగాల సంతోష్ గుప్తా





**ఉప్పల్,మార్చి 01 (సూర్యరేఖ)** పదవుల పరంపర కొనసాగుతున్నటువంటి బిజెపి పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ గుర్తించి పదవులు ఇస్తారనే విషయం రుజువైంది. రామంతపూర్ డివిజన్ లో సామాన్య కార్యకర్తగా పార్టీలో తనదైన శైలితో బిజెపి పార్టీ సెక్రటరీగా, జాయింట్ సెక్రటరీగా పదవులు పొంది ఆ పదవులకు వన్నెతెచ్చిన వంగాల సంతోష్ గుప్తాను రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా,రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ నియమించిన సందర్భంగా శనివారం సంతోష్ గుప్తాకు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వంగాల సంతోష్ గుప్తా మాట్లాడుతూ... సామాన్యమైన నాలాంటి కార్యకర్తను గుర్తించి డివిజన్ లో ప్రథమ స్థానమైన అధ్యక్ష పదవిని ఇచ్చి డివిజన్ అధ్యక్షునిగా నియమించినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రామంతపూర్ డివిజన్లో పార్టీని బలోపేతం చేస్తూ,రాష్ట్ర పార్టీ,జిల్లా పార్టీ ఇచ్చిన సూచనల మేరకు నడుచుకుంటానని,కార్యకర్తలతో ప్రజలను కలుపుకుపోతూ ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నాకు ఇచ్చిన కర్తవ్యాన్ని చిత్త శుద్ధితో నిర్వహిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఎన్ వివిఎస్ ప్రభాకర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు బండారు వెంకటరావు,హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన,ఉప్పల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్,బిజెపి సీనియర్ నాయకులు పోతగాని గోపాల్ గౌడ్,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ,వల్లపు జగన్ యాదవ్, బుర్ర రాజేశ్వర్,ముత్తినేని జగదీష్,చింతోజు శ్రీనివాసచారి, రేవు నరసింహ కురుమ,సంకురి కుమారస్వామి, మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,శైలేందర,శాగా రవి, వులుగొండ నారాయణ దాస్,పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఉపేందర్ యాదవ్,పడిగం నాగేష్,తమ్మలి రవి, కల్మకళ్ళ లింగం,దర్శనాల సుధాకర్,కందకట్ల దయానంద రెడ్డి, రామంతపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు తాళ్లమంగ గౌడ్,అంబటి భాగ్యలక్ష్మి, అరుణ,సుధా,స్వర్ణ షిండే,డివిజన్ నాయకులు కార్యకర్తలు మహిళా సోదరీమణులు,ఐవిఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభు పాండయ్య , ఆర్యవైశ్య సంఘం రామంతపూర్ అధ్యక్షులు భువనగిరి శ్రీనివాస్ గుప్తా వారి సంఘ కార్యకర్తలతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీరప్ప గడ్డ బొమ్మల బస్తీ లో విస్తృతంగా పర్యటించిన బన్నాల

**మాట ఇచ్చా నల్ల పోచమ్మ ఆలయాన్ని నిర్మించి మాట నిలబెట్టుకుంటా : బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**





**ఉప్పల్, మార్చి 01(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ బొమ్మల బస్తీలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శనివారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా బస్తివాసులు బస్తీలోనీ సివరేజ్ లైన్,సిసి రోడ్డు వేయా ల్సిందిగా కోరడం జరిగింది,బస్తీలోనీ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాల్సింది గా కోరిన వెంటనే ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...వెంటనే నూతన సీసీ రోడ్డుకు, సీవరేజ్ పైప్ లైన్ కొరకు నూతన ప్రతిపాదనలు పంపించి కార్పొరేటర్,ఎమ్మెల్యే ద్వారా మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారంగా కొత్త నల్ల పోచమ్మ గుడికి కావలసిన మెటీరియల్ అంతా పంపుతానని వీలైనంత తొందరలో కొత్త ఆలయాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీతా ముది రాజ్,ల సహకారంతో నిర్మించుకుందామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగన్ ,సురేష్,జంగయ్య,కృష్ణ, రవి, సత్యమ్మ ,నరసమ్మ,కలమ్మ, ఎల్లమ్మ, ఇజ్జమ్మ, చంద్రకళ,పల్లవి, బస్తివాసులు పాల్గొన్నారు.

## కరాటే లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్ట్ లు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, మార్చి 01( సూర్యరేఖ)** మీర్ పేట హెచ్ బి కాలనీ డివిజన్ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై హాజరై విద్యార్థులకు బెల్ట్ లు అందజేశారు.భవాని షాటోకన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అండ్ గ్రాండ్ మాస్టర్ పురస్కార్ బ్లాక్ బెల్ట్ నీ ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరమని, చిన్నతనంలోనే కరాటే మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.అనంతరం హర్ష వర్ధన్ రెడ్డి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ లు శ్రీనివాస్ రెడ్డి,కొత్త రామారావు,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి,కత్తుల రాజు కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులు..



**రామయంపేట మార్చ 01 (సూర్యరేఖ)** మాదిగ దండోరా ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరులకు శనివారం రామాయంపేటలో మాదిగ అమరవీరు సంస్మరణ నిర్వహించి అమరులకు నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ... మాదిగ దండోరా ఉద్యమంలో ఉద్యమం చేస్తూ జాతి కొరకు అమరులైన అమరులను జాతి ఎన్నటికీ మర్చిపోదన్నారు.వారి ఆత్మలకు శాంతి కలగాలని నివాళు లర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాతూరి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్యాల కిషన్ మాదిగ, నాయకులు అక్కిరిగారు రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బొర్ర అనిల్ కుమార్,ఎంఆర్పిఎస్ నాయకులు వెంకటపురం బాబు, రత్నం,మురళి, జాన్,కర్రె రమేష్,బొర్ర సంజీవ్,స్వామి,రాము తదితరులు పాల్గొన్నారు.

## బహుమతి గెలుపొందిన గజ్జెల స్నేహను అభినందించిన అధ్యాపక బృందం, సిబ్బంది



**ఉప్పల్,మార్చి 01(సూర్యరేఖ)** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలో బహుమతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గజ్జెల స్నేహ బహుమతి గెలుపొందారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్,సైన్స్ దినోత్సవ వేడుకల సమన్వయకర్త డా.వి.శ్రీనివాసరావు, సాహిత్య సాంస్కృతిక విభాగం సమన్వయకర్త జె.విశ్వనాథ్ కుమార్,డా.ఆర్ చంద్రసాగర్, ఇతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గజ్జెల స్నేహకు అభినందనలు తెలియజేశారు.

## వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**



**ఉప్పల్,మార్చి 01(సూర్యరేఖ)** నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దనాలపై 94 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులలో భాగంగా వంతెన బెడ్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది.వంతెన విశాలంగా 10 మీటర్ల పొడవు,10 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్నట్లు కార్పోరేటర్ తెలియజేశారు. మరో మూడు వారాల్లో వంతెన నిర్మాణం పూర్తి అవుతుందని కార్పొరేటర్ తెలియజేశారు. నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన నిర్మాణం చేయాలని ఈ వంతెన గుండా నాచారంలోని చాలా కాలనీలకు ప్రధానంగా ఉపయోగించే రోడ్డు కాబట్టి పటిష్టంగా నిర్మించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్,మేకల ముత్యంరెడ్డి,విట్టల్ యాదవ్,నర్సింగరావు,హరి ప్రసాద్,సుగుణాకర్ రావు,డిఈ.బాలకృష్ణ, ఏఈ.కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ..




**చేగుంట,మార్చి 01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిధ సబ్జెక్టులు బోధించి విద్యార్థులను అలరించారు. ప్రధానోపాధ్యాయులుగా భరత్,హారిక,డిఈఓ అరవింద్,ఎంఈఓ కావ్య,ఉపాధ్యాయులు నిఖిత, శ్వేత,అర్షియా,శ్రీశాంత్,ఉదయ్,సాయిచరణ్,అమన్ పాషా,నవీన్,పీడీగా నవీన్, తదితరులు వివిధ సబ్జెక్టు బాధ్యతలు నిర్ణయం నిర్వర్తించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ ఉపాధ్యాయులు పూర్ణచ్చందర్, రామకృష్ణ, స్వామి, దీప,పల్లవి, స్వప్న, పుష్పలత, కిషన్, భాస్కర్,వెంకటేశం,రమేష్,సంతోష్ తదితరులు పర్యవేక్షించారు.

# సోమనందరావు సేవలు మరవలేనివి





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మార్చి 01 (సూర్యరేఖ)** అడబాల సోమనందరావు సేవలు మరవలేనివని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధి లోని కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అడబాల సోమనందరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఫర్ ఉమెన్ ని ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సోమనంద రావు కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కి చేసిన సేవలు మరువలేనవి అని ఆయన అన్నారు. ఆయన బాటలో వారి కుటుంబ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.వారి కుమారులను అభినందించారు.ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్,లు కొత్త రామారావు,పావని మహిపాల్ రెడ్డి కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడు రాఘవ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాహెూసం మహిపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు రత్న కుమారీ, ప్రతినిధులు దత్తు,కృష్ణరెడ్డి,సుకెందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చికెన్,ఎగ్ లపై సోషల్ మీడియాలో వచ్చే అపోహలను నమ్మొద్దు





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మార్చి 01 (సూర్యరేఖ)** మల్లాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చికెన్ ఎగ్ మేళాలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. సోషల్ మీడియాలో చికెన్ తినడంపై సృష్టించే అపోహలను నమ్మవద్దని,బాగా ఉడక పెట్టి తింటే ఎలాంటి వైరస్ సోకదని స్పష్టం చేశారు.అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఇచ్చేది చికెన్,కోడిగుడ్డు మాత్రమేనని,70 డిగ్రీల వరకు ఉడక పెడితే ఎలాంటి వైరస్ ఉండదని ప్రపంచ ఆరోగ్య సంస్థనే(డబ్ల్యూ హెచ్వో) స్పష్టం చేసిందని వెల్లడించారు.సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని,రైస్,రోటి కంటే చికెన్ గుడ్డే ఆరోగ్యానికి మేలు అన్నారు.చికెన్ తింటే ఎలాంటి హాని లేదు.నేను కూడా చికెన్ తింటున్నాను.మీరందరూ కూడా తినాలన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్ ,అల్లాడి కృష్ణ,చికెన్ సెంటర్ యాజమాన్యాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన సంగీత కచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శనలు







**ఉప్పల్,మార్చి 01(సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం పద్మజ శర్మ ఆధ్వర్యంలో "త్యాగరాజ ఉత్సవాలు" నిర్వహించారు. సంగీత కచేరిలో భాగంగా శ్రీ గణనాథాం భజామ్యహమ్, ఎందరో మహానుభావులు,శ్రీ రామ శ్రీ రామ, గతమోహ శ్రీతపల, సీతాపతేన మనసున మొదలైన పాటలను పద్మావతి,హర్షిత,లక్ష్మి ఇషితా, నళిని, మానస,శిరీష, జాహ్నవి, తమన్, సర్వాణి, భగవతి, శ్రీమల,కళ్యాణి మొదలైన వారు ఆలపించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, మూషిక వాహన, తక్కువేమి మనకు,రామాయణ శబ్దం వందనం రఘునందన్, జగదానందకారక, అష్టపది, తరంగం అంశాలను తన్వి, రజిత, నక్షిత,ఆరాధ్య,సాత్విక, రమ్యశ్రీ, శ్రావణి, వంశిత, శరణ్య మొదలైన వారు ప్రదర్శించారు.వీఆర్ కే మూర్తి,సూర్య ప్రకాష్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళులు..



**నిజాంపేట,మార్చి01(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ....ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మందితో స్థాపించిన ఎమ్మార్పీ ఉద్యమం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా పోరాటాలు జరిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు నిలిచింది.ఈ ఉద్యమం ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో చిన్న పిల్లల గుండా ఆపరేషన్ విషయంలో గొడవ పెట్టుకుని,అట్టి విషయం ఒక ఉద్యమంలో చేపట్టిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉన్నదని, అట్టి ఉద్యమ ఫలితం ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డు దారి తీసిందన్నారు.ఈరోజు ప్రతి కుటుంబంలో ఆరోగ్యశ్రీ కార్డు ఉంది అంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఫలితమే అన్నారు.ఒంటరి మహిళల పెన్షన్ వికలాంగుల పెన్షన్ చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు దక్కింది. 30 సంవత్సరాల ఉద్యమంలో మాదిగ జాతి బిడ్డలు తమ ప్రాణాలు లెక్క చేయకుండా పణంగా పెట్టి చనిపోయిన అమరవీరులు ఆత్మకు శాంతి చేకూరాలని వారికి నివాళులర్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మట సుధాకర్,మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు,కొమ్మాట అమర్, పాపిరాజు,గరుగుల శంకర్,లద్ద రాజుగోపాల్, సిద్ధరాములు,గరుగుల యేసు, గరుగులభూమయ్య గరుగుల స్వామి,గవ్వల నాగరాజ్,స్వామి,గవ్వల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ కుంట చెరువు, నాలాను శుభ్రపరచాలని శ్రీరామ్ నగర్ కాలనీవాసుల నిరసన



**ఉప్పల్,మార్చి 01 (సూర్యరేఖ)** నాచారం పటేల్ కుంట చెరువుకు ఆనుకొని ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలు చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క,చెత్తాచెదారాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అనేక అస్వస్థతలకు గురవుతున్నామని దీనికి కారణమైన చెరువును,నాలాను శుభ్రపరచాలని కోరుతూ కాలనీవాసులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.అలాగే కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సివరేజ్ డైవర్షన్ పైప్ లైన్ పనులు పూర్తయిన దానిని ఉపయోగంలోకి తీసుకురాక పోవడం వల్ల ఈ సమస్య మరింత జటిలమైందని వాపోయారు.తక్షణమే అధికారులు తగు చర్యలు తీసుకొని శ్రీరామ్నగర్ కాలనీ వాసులను రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు టేకులపల్లి రామచందర్, మల్లికార్జున్ గౌడ్, యాదగిరి, యూసుఫ్, అంజన్న, శ్రీనివాస్, రాములు,హరిబాబు,కృష్ణ,సయ్యద్,మైపాల్ రెడ్డి, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ను ఢీ కొట్టిన డీసీఎం





**నిజాంపేట,మార్చి01(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి డీసీఎం డివైడర్ను ఢీకొట్టింది.అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఏమి జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.మూలమలుపు ప్రమాదకరంగా ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.రాత్రి వేళలో ఇక్కడ తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు.ఇకనైనా ఆర్ అండ్‌బి అధికారులు, ప్రమాదాలు,జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



**శివంపేట,మార్చి01 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాంబండలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా అరవింద్, జిల్లా విద్యాధికారిగా వినయ్,జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారిగా మనోజ్ కుమార్,మండల విద్యాధికారిగా అభిలాష్, ఉపాధ్యాయులుగా ఆయేషా,మధుప్రియ, పల్లవి,లత,వ్యాయామ ఉపాధ్యాయుడిగా చరణ్, ఉపాధ్యాయులుగా భూపాల్,రాఘవ,దీపక్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా నిర్వహించడం చాలా కష్టతరమైన బాధ్యత అంటూ వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది.మాకు ఒకరోజు ఉపాధ్యాయుని బాధ్యతలు నిర్వహిస్తేనే కష్టతరంగా ఉందని, మా ఉపాధ్యాయుడు ప్రతిరోజు ఇంత ఓపికగా పాఠాలు బోధిస్తూ మమ్ములను క్రమశిక్షణ పాటింపజేయడం చాలా గొప్ప విషయమని వారు తెలియజేశారు.

## నేడు మెగా ఉచిత వైద్య శిబిరం..




**శివంపేట,మార్చి01(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండల పిల్లుట్ల గ్రామంలో బిగ్ టీవీ,కేఏకె హాస్పిటల్ నర్సాపూర్ బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్ సౌజన్యంతో ఆదివారం మెదక్ జిల్లా శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగా బిపి, షుగరు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు,కీళ్ల నొప్పులు వంటి వ్యాధులు,శారీరక సంబంధిత వ్యాధుల గురించి చూడడం జరుగుతుంది.కావున మన గ్రామంలో ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో ఉచిత వైద్య శిబిరంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఆరోగ్యం గురించి సలహాలు, సూచనలు డాక్టర్లు ఇస్తారని క్యాంపుకు విచ్చేసి ఆరోగ్య సూత్రాలతో కోరారు.ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అందరు ఆరోగ్యంగా ఉండాలని బీసీ నాయకులు బండారి గంగాధర్ మీడియాకు తెలిపారు.

# జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తా





## రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

**ఉప్పల్,మార్చి 01(సూర్యరేఖ)** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల కోసం త్వరలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తానని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు.శనివారం నేరేడ్మెట్ లోని రాచకొండ సీపీ కార్యాలయంలో ఆయనను తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే-ఐజేయు) కార్యదర్శి దొంతుల వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును కలిసి రాష్ట్ర, మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా టియుడబ్ల్యూజే డైరీ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సిపికి జిల్లా యూనియన్ కార్యదర్శి వెంకట్రాంరెడ్డి జర్నలిస్టుల సమస్యలను ఆయనకు వివరించారు.జర్నలిస్టులు వృత్తిపరంగా ఒత్తిడిని ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు.జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యుడు భాస్కర్ రెడ్డి,కాప్రా ప్రెస్ క్లబ్ కార్యదర్శి శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, సీనియర్ జర్నలిస్టులు చంద్రమౌళి,టి. మాధవరాయుడు,రుద్రగోని నర్సింగ్ గౌడ్ పాల్గొన్నారు.

# జోహార్ మాదిగ అమరవీరులకు..





**మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం..**
**వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన**
**అమరులలారా..అందుకోండి మా ఉద్యమజోహార్లు..**
**ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్...**

**కొల్చారం మార్చి 01 (సూర్యరేఖ)** ఎస్సీ రిజర్వేషన్ల సాధనకై 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో అనేకమంది అమరులు పరోక్షంగా ప్రత్యక్షంగా నేలకొరికారు వారిని స్మరించుకోవడానికి మార్చి 1 వ తేదీన మాదిగ అమరవీరుల దినోత్సవంగా వాళ్ల రక్తపు అక్షరాలతో లిక్కించబడినదని,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు.శనివారం కొల్చారం మండలం సంగాయిపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమ సీనియర్ నాయకులు పుర్ర ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ...1994 సంవత్సరంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమై రెండు నెలలకి అంటే 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్న సమయంలో ఎస్సీ ఏ బి సి డి ఫలాలు పొందినప్పటికీ దురదృష్టవంతు 1997లోని వర్గీకరణ చట్టబద్ధత చెల్లదని హైకోర్ట్ కొట్టేసింది,1998వ, సంవత్సరంలో కృష్ణ మాదిగ ఆమరణ దీక్షకు కోరుకున్నారు, 12వ రోజు చేరువులలో ఉండగా,మందకృష్ణ ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుందని డాక్టర్లు చెప్పడంతో కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా కొంతమంది కిరోసిన్ పోసుకొని అమరులు అయ్యారు.మందకృష్ణ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను ప్రభుత్వం పోలీసులు, భగ్నం చేసి హాస్పటల్ కు తరలించడం జరిగింది.1999వ సంవత్సరంలో వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ చేసిన సంఘటనలో మన వాళ్లకు అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి,కానీ సంతోషం మున్నాళ్లు ముచ్చటగానే మిగిలిపోయింది.2000 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ వల్ల 22 వేల ఉద్యోగాలు మాదిలకు, ఎస్సీ ఉప కులాలకు దక్కాయి. మాదిగల ఎదుగుదలను ఓర్వలేని కొద్ది మంది స్వార్థపరులు సాంకేతిక కారణాల సాకు చూపి,సుప్రీంకోర్టును ఆశ్రయించారు. "ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే లేదు,పార్లమెంటు ద్వారా వర్గీకరణ చేసుకోండి"అని సూచన ఇస్తూ 2004 నవంబర్ లో సుప్రీంకోర్టు వర్గీకరణ ఆర్డినెట్స్ ను రద్దు చేసింది.వర్గీకరణ రద్దయిన తర్వాత దండోరా ఉద్యమం ఒత్తిడి వల్ల రాష్ట్ర ప్రభుత్వం "వర్గీకరణ చేస్తామని"మాట ఇచ్చి 2004 డిసెంబర్ లో అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది.2004 నుండి 2009 వరకు ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఆమె ఇచ్చి,చివరి పార్లమెంటు సమావేశాల వరకు కూడా వర్గీకరణ చేయలేదు కాంగ్రెస్ పార్టీ తరువాత ఫిబ్రవరి 28న హైదరాబాదులో శ్రీమతి సోనియాగాంధీ ఎన్నికల సభకు పాల్గొనడానికి వస్తుందని ముందస్తు సమాచారం తెలియడంతో మందకృష్ణ అన్న, సోనియా గాంధీని అడ్డుకోవాలని పిలుపు ఇనివ్వడం జరిగింది.అడుగడుగున ఉద్యమ నాయకత్వాన్ని పోలీసులు అరెస్టు చేస్తుంటే ఆవేదనకు లోనయిన హైదరాబాద్ జిల్లా యువసేన అధ్యక్షుడు పొన్నాల సురేందర్ మాదిగ తన బృందంతో గాంధీభవన్ పై దాడిచేసి పెట్రోల్ పోసి నిప్పు అండించారు.ఆ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడం వల్ల సురేందర్ మాదిగ దామోదర్ మాదిగ మహేష్ మాదిగ తో పాటు సెక్యూరిటీ ఆఫీసర్ సుబ్రహ్మణ్యంకు కూడా మంటలు అంటుకున్నాయి.90% కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ..మార్చి 1న. పొన్నాల సురేందర్ మాదిగ కన్ను మూసారు. తర్వాత కొద్ది రోజులకు దామోదర్ మహేష్ కూడా చనిపోయారు. సురేందర్ మాదిగ చనిపోయిన మార్చి 1వ తేదీనే మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవంగా ఆరోజు నుండి మన జాతి నిర్వహిస్తుంది.కాలిన గాయాలతో బెడ్ పై ఉండి ఒళ్లంతా మండుతున్నప్పుడు కూడా సురేంద్ర మాదిగ మంద కృష్ణ మాదిగ గారికి చెప్పిన మాటలు

**"అన్నా..నేను 90%** కాలిపోయాను ఇక నేను బతకనని నాకు తెలుస్తుంది. మీరు నేను చనిపోతున్నందుకు బాధపడకండి వర్గీకరణ సాధించండి"అని చెప్పారు. 2024 ఆగస్టు 1వ, తేదీన సుప్రీంకోర్టు దుర్మాసనం ఎస్సీ వర్గీకరణ న్యాయమైందని తీర్పు ఇవ్వడం జరిగింది.అందుకు మరొకసారి సుప్రీంకోర్టు ధర్మాసనానికి జాతి పక్షాన అభినందనలు తెలుపుతున్నాం, సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన, అతి తొందరలోనే నిండు అసెంబ్లీలో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వర్గీకరణ దేశంలో ఏ రాష్ట్రం చేయకముందే చేస్తా అని నిండు అసెంబ్లీలో ప్రకటించి,వర్గీకరణను ఏబిసిలుగా చేశారు.అందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాం,కానీ అందులో లోపాలు ఉన్నాయి కాబట్టి,మరోసారి అధ్యయనం చేయడానికి,ముందుకు పొడిగించింది ప్రభుత్వం, ఈసారి వచ్చే నివేదికలో తప్పులు లేకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా,చూసి వర్గీకరణకు చట్టం తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ప్రస్తుత ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న మంత్రివర్గంలో మాదిగలకు స్థానం లేకపోవడం బాధాకరమైన విషయం.కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా అత్యధిక నిధులు కేటాయించాలి.అదేవిధంగా మాదిగ విద్యార్థుల కోసం విదేశీ విద్య ద్వారా అధిక నిధులు ఇవ్వాలని తెలిపారు. మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య మాదిగ,ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్ మాదిగ,యువ నాయకులు, పుర్ర అనోక్ మాదిగ, చిన్నిగారి శ్రీనివాస్ మాదిగ, ప్రతాప్ మాదిగ, జాను మాదిగ, గిరి, నందు,టింకుల్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యువ నాయకులు కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నాయకులు






**రాజేంద్రనగర్,మార్చి 01** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,లు తెలిపారు. శనివారం పీ.కార్తిక్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,ల ఆధ్వర్యంలో పి.సబితా ఇంద్రారెడ్డి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి,లు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి శ్రమించాలన్నారు.ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తేవాలని పరిష్కరించడం జరుగు తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిత్తారి పచ్చ శ్రీనివాస్,మహేందర్ ముదిరాజ్,మన్నే శివ ముదిరాజ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పాజీపల్లి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..



**కొల్చారం,మార్చి 01 (సూర్యరేఖ)**కొల్చారం మండల పరిధిలో అప్పాజీపల్లి గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఈవోగా బి.విజయ్ ఎంఈఓగా టి. అర్చన,హెచ్ఎంగా సిహెచ్ శివ,ఉపాధ్యాయులుగా పల్లవి లహరి,స్వాతి,రిషి,హర్షవర్ధన్,వరప్రసాద్, ఏడవ తరగతి విద్యార్థులు,ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడం జరిగింది.పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తెలపడం జరిగింది.వీరందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులను ప్రధానోత్సవం చేయడం జరిగింది. విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.నారాయణ, వి.శ్వేతారాణి, భాగ్యమ్మ,మాధవి భవాని,సంపత్ రాజు,చైతన్య మేడంలు పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతరకు వచ్చి..మంజీరా నదిలో ఇద్దరు మృతి





**కొల్చారం,మార్చి 01( సూర్యరేఖ)** కొల్చారం మండల పరిధిలోని ఏడుపాయల మంజీరా నదిలో హైదరాబాద్ ఆసిఫ్ నగర్ ఇందిరానగర్ కాలనీ చెందిన నిన్నేకర్ కృష్ణ,మిల్కీకర్ శ్యాంకుమార్ వారి కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం ఏడుపాయల జాతరకు వచ్చారు.తమ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని పోతం శెట్టిపల్లి శివారులోని మంజీర నది రెండవ బ్రిడ్జ్ వద్ద ఎడమవైపు నాగల మంజీరా నది నందు స్నానానికి వెళ్లి చేస్తుండగా మృతులు ఆగు కృష్ణ (18),శ్యామ్ కుమార్ (21) ,లు నదిలో ఈత కొట్టుచుండగా దమ్ము సరిగా ఆడకుండా ప్రమాదవశత్తు నీటిలో మునిగిపోయారు.అక్కడే అన్న కుటుంబ సభ్యులు అంబదాస్ నీటిలోకి వెళ్లి కాపాడే ప్రయత్నం చేసిన అప్పటికే మునిగిపోయారు.వెంటనే పక్కనే ఉన్న గజ ఈతగాల్ల తో విషయం తెలుపగా బేస్త కాశీరాం,బెస్త శాలయ్య, లు వెంటనే నీటిలోకి వెళ్లి గాలించి మృతదేహాలను తీసుకొచ్చారు.కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ ముహమ్మద్ గౌస్ కేసు నమోదు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రామాయంపేట అమృత బార్ రెస్టారెంట్ లో చోరీ..



**రామయంపేట,మార్చి 01(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని అమృత బార్ అండ్ రెస్టారెంట్ లో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది.ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తులు ఇద్దరు దొంగలు ఒకరు కిటికీ చువ్వలు తొలగించి బార్ లోకి చొరబడ్డారు.కౌంటర్లలో ఉన్న చిల్లర డబ్బులతో పాటు సిగరెట్ డబ్బాలను ఎత్తుకొని వెళ్ళినట్లు బాధితులు తెలిపారు.సుమారు రూ.25 వేల విలువగల వస్తువులు ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు మార్చి 10 వరకు గడువు పొడిగింపు..




**రామాయంపేట,మార్చి 01 (సూర్యరేఖ)** తెలంగాణ మోడల్ స్కూల్ 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.ఈ దరఖాస్తులకు చివరి గడువును మార్చి 10 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది.కోమటిపల్లి మోడల్ స్కూల్ లో కొత్తగా 6 తరగతిలో 7,8,9,10 తరగతిలో మిగిలిన సీట్ల గురించి ప్రవేశాలకు ఆన్ లైన్ లో ఓసీ విద్యార్థులు రూ 200 ఎస్సీ ఎస్టి బీసీ పిహెచ్ విద్యార్థులు రూ 125 చెల్లించి బోనఫైడ్ ఆధార్ కార్డు ఒక ఫోటోతో దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు.కావున ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.ఈ దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు వచ్చే ఏప్రిల్ 13 న ప్రవేశ పరీక్ష కోమటిపల్లి మోడల్ స్కూల్ లో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా నియమితులైన ప్రొఫెసర్ బసవరావును సన్మానించిన ఎంఏ జలీల్ పాషా





**ఉప్పల్,మార్చి 01 (సూర్యరేఖ)** మూడు దశాబ్దాల కాలంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించిన ప్రొఫెసర్ వి. వి. బసవరావు కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్స్ లర్ గా నియామకం కావడం పట్ల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ. జలీల్ పాషా సంతోషం వ్యక్తం చేశారు. కాప్రా సర్కిల్ మీర్పేట్ హౌసింగ్ బోర్డు పరిధిలోని తిరుమలనగర్ లోని ఆయన నివాసంలో శనివారం ప్రొఫెసర్ బసవరావును ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గంలో నివాసముండే ప్రొఫెసర్ బసవరావు రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్స్ లర్ బాధ్యతలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాల్, అంజయ్య, అజీజ్, భాష, లింగం, సంతోష్, మొయినుద్దీన్, కిరణ్, నజీర్, రఘు,ప్రవీణ్, రబ్బాని, మల్లేష్, సాయి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# మణికొండలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి భరోసానిచ్చిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ రూ.లక్ష ఆర్థిక భరోసా





**మణికొండ,మార్చి 01** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటానని నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ పాషా కాలనీలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఎదురైతే తనవంతుగా సహకరిస్తారని వివరించారు. ఈ మేరకు ఆర్థిక సహాయంగా రూపాయలు లక్ష అందజేశారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని బాధిత కుటుంబానికి తాను ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ వెంకటేష్ యాదవ్,అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు






**పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మైలార్దేవ్పల్లి డివిజన్ నాయకులు**

**రాజేంద్రనగర్,మార్చి 01** బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మాజీ కౌన్సిలర్ వెంకటేష్ కురుమ అన్నారు. శనివారం పి.కార్తీక్రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కార్తీక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను గజమాల,శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. తాను నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము యాదవ్,సోమ శ్రీనివాస్ గుప్తా,రాఘవేందర్ యాదవ్, గుమ్మడి కుమార్, మైసిరెడ్డి, రాజు,చికెన్ రాజు,జగదీష్,వి రాజు,అరుణ్ ముదిరాజ్, ఈశ్వర్,అశోక్ కుమార్, సందీప్, మహేష్, కిషోర్, అనిల్, కార్తీక్, భాస్కర్,సునీల్,పోతురాజు రమేష్,మల్లేష్ యాదవ్, భూదేవి,పద్మ,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**రాజేంద్రనగర్,మార్చి01** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం పి.కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ప్రేమావతి పేట గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ఎడ్లకాడి చంద్రశేఖర్ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా పి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి తన జీవితాంతం సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్లకాడి సూర్యం,గ్రామ కమిటీ అధ్యక్షులు బీఆర్ సుమన్,డివిజన్ నాయకుడు గోల్కొండ ఉపేందర్,సునీల్,రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం..



**రామాయంపేట,మార్చి 01(సూర్యరేఖ)**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిధ సబ్జెక్టులు బోదించి విద్యార్థులను అలరించారు. ప్రధానోపాధ్యాయులుగా భరత్,హారిక,డిఈఓగా అరవింద్,ఎంఈఓ కావ్య ఉపాధ్యాయులు నిఖిత, శ్వేత,అర్షియా,శ్రీశాంత్, ఉదయ్,సాయి చరణ్,అమన్ పాషా,నవీన్,పీడీగా నవీన్ తదితరులు వివిధ సబ్జెక్టు బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ ఉపాధ్యాయులు పూర్ణచ్చందర్,రామకృష్ణ స్వామి, దీప,పల్లవి,స్వప్న,పుష్పలత,కిషన్, భాస్కర్, వెంకటేశం, రమేష్,సంతోష్,తదితరులు పర్యవేక్షించారు.

## ఏడుపాయలలో గజయితగాళ్ళు ఏం చేస్తున్నట్లు...

**మూడు రోజుల్లో నాలుగు శవాలు మృతి..**

**వీరి మృతికి కారణం పోలీసులు,గజ ఈతగాల్ల..**

**కొల్చారం,మార్చి 01( సూర్యరేఖ)** మెదక్ జిల్లా పాపన్నపేట్,కొల్చారం మండలం ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరలో రోజు రోజుకు మృతుల సంఖ్య పెరుగుతూనే ఉంది. దీనికి కారణం పోలీసు వైఫల్యమా.! ఏడుపాయల చైర్మన్, ఎండోమెంట్ సభ్యుల వైఫల్యమా.! అనేది ఆసక్తిగా మారింది. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఏడుపాయల జాతరను ఉన్నత అధికారులకు ఎటువంటి అపాయాలు జరగకుండా ఏడుపాయల ఎండోమెంట్ చైర్మన్ ,ఉన్నత అధికారులకు పదే పదే చెప్తున్నా ఏడుపాయల జాతర శనివారం మూసేసరికి సుమారు నాలుగు మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఏడుపాయల శ్రీజాతర సందర్భంగా గజ ఈతగాలను నియమించిన కూడా మంజీరా నదిలో పడి మృతి చెంది ప్రాణాలు కోల్పోయారు. ఇంత జరుగుతున్న ఏడుపాయల ఎండోమెంట్ సభ్యులు,జిల్లా అధికార యంత్రం ఏం చేస్తున్నారనీ అర్థం కావడంలేదని మంజీర నదిలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారులు



**మందమర్రి,మార్చి 01 (సూర్యరేఖ)** మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామ శివారులోని వ్యవసాయ వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారులు పరిశీలించారు. శనివారం మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సయిండ్ల కనకరాజులు పాల్గొని వరి పంటలను పరిశీలించి రైతులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. వరిలో ముఖ్యంగా జింకు లోపంతో పాటు మొగి పురుగు,సల్ఫర్ హాని ఉన్నట్లు గుర్తించారు. జింక్ లోప నివారణకు జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. మొగి పురుగు నివారణకు క్లోరాంతనిలిప్రోల్ 60 మీ.లీ ఒక ఎకరానికి పై పాటుగా పిచికారీ చేసుకోవాలని,అదే విదంగా సల్ఫర్ ఇంజురీ నుంచి కాపాడుకోవడానికి పొలాన్ని చీమ నెర్రె వచ్చేలా ఆరబెట్టి నీళ్లు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు హనుమంత రెడ్డి,దుర్గం శ్రీను,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్..





**మణికొండ,మార్చి01** బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కెసిఆర్ క్రికెట్ ట్రోఫీ ఫైనల్ ఆట పెద్ద మంగళారంలో స్పాట్ క్రికెట్ గ్రౌండ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం దూళిపాల హాజరయ్యారు. ఆయన ఆధ్వర్యంలో కార్తీక్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ధనరాజ్,జి నరేందర్,ఏ శ్రీకాంత్, ఉపేందర్ రెడ్డి,సంఘం శ్రీకాంత్,రామ్ సుబ్బారెడ్డి,బుద్దులు బాబు, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, సుమనాలిని, భానుచందర్, బొడ్డు శ్రీధర్,షేక్ ఆరిఫ్ రేఖ శ్రీనివాస్ చారి, బాలాజీ,భాస్కర్ గౌడ్,రమణమూర్తి కేశవరెడ్డి,ప్రవీణ్ బిట్లుగు రాజు, తిరుపతి,హుస్సేన్,శివ తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు షాద్నగర్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం వద్ద బిఆర్ఎస్ పార్టీ మణికొండ కార్యకర్తలు సామూహికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు.

# ఉచిత కళ్లద్దాలను పంపిణీ చేసిన గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ..






**రాజేంద్రనగర్,మార్చి 01** గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉప్పర్ పల్లి నాయుడుకాలనీలో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసారు.గత నెల 12న నిర్వహించిన వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న 177 మందికి కళ్ళ అద్దాలను ఉచితంగా అందజేసినట్లు గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ సామ్ గుంటి తెలిపారు.ఈ సందర్భంగా సామ్ గుంటి మాట్లాడుతూ... సర్వేంద్రియానం నయనం ప్రదానమని కళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోవాలని,సమాజంలో ప్రతి ఒక్కరూ కంటి చూపు తగ్గకుండా కాపాడుకునే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తీసుకునే ఆహారములో మనము చేసుకునే చిన్న పాటి మార్పులు మన కంటికి ఎంతో ఆరోగ్యాన్ని చేకూరుస్తాయని అన్నారు.విటమిన్ 'ఎ ' ఎక్కువగా ఉండే క్యారెట్ లు, పాలకూర,గుడ్లు, చేపలను దైనందిన జీవితంలో ఆహారముగా తీసుకున్నట్లయితే కళ్ళను ఆరోగ్యవంతంగా ఉంచుచుకోవచ్చని తెలిపారు. జాతి, కుల, మత తారతమ్యాలు లేకుండా తమ సంస్థ అందరికీ సమానముగా సేవలను అందిస్తోందని అన్నారు. ప్రజలకు సేవ చేయడం అంటే దేవునికి సేవ చేయడమే అనే విషయాన్ని తాము నూటికి నూరు శాతం నమ్ముతాము గనుకనే పెద్ద ఎత్తున ఇటువంటి సమాజ శ్రేయస్సుకు సంబంధించిన సేవా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ మేనేజర్ వినోద్ కుమార్,మెడికల్ క్యాంపు ఆర్గనైజర్ లూక్ జాన్ సన్ తదితరులు పాల్గొన్నారు.

# సోలీ టైర్ గ్లోబల్ స్కూల్ లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన..ఆలోచింపజేసిన విద్యార్థుల ఎగ్జిబిట్లు..









**రాజేంద్రనగర్,మార్చి 01** తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని సోలి టైర్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిల్ వసంత్ అన్నారు.శనివారం కాటేదాన్ బ్రాంచ్ సోలీ టైర్ గ్లోబల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన పలువురిని కట్టిపడేసింది. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయి.పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల సందడిగా మారింది. శనివారం సోలిటర్ గ్లోబల్ హైస్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రిన్సిపల్ అనిల్ వసంత్ ప్రారంభించారు. విద్యార్థులు స్వహస్తాలతో చేసిన ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు. పరిశోధనలకు సంబంధించిన వివరాలను విద్యార్థులు,గైడ్ టీచర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదును పెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తున్నమని అన్నారు.చిన్న పిల్లలు అయినా గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పేలా ఎగ్జిబిట్లను రూపొందించి ప్రదర్శనలలో పాల్గొన్నారని ప్రశంసించారు. సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అముక్త రెడ్డి, ఉపాధ్యాయులు అనిత,సరిత తివారి,నస్రీన్, సునిత, అర్జున్, లక్ష్మి, రామక్రిష్ణ, మల్లేష్, విశాల్, నాజ్, రిజ్వి, స్వప్న, అంకిత, మాధవి,లలిత,రమాదేవి, శ్రవాణి, శ్రవంతి, సుజాత, పావని,రీటా వ్యాస్,పూజ, టీనా, అనిత, సువర్ణ,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు





**రాజేంద్రనగర్,మార్చి 01** బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు.శనివారం పి.కార్తీక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శంషాబాద్ లోని పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలలో నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణుల సమక్షంలో భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఫోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ. .కార్తీక్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక్ ప్రీతం రాజ్,డివిజన్ ఉపాధ్యక్షులు వీర్లపల్లి నవీన్ కుమార్,కట్టల గౌతం,నాయకులు నరేష్ ముదిరాజ్,కావలి గూడెం గిరిబాబు,శ్రావణ్ కుమార్, సందీప్ రెడ్డి,తనీష్ గౌడ్,చిన్న కమల్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం అవుతోందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను సిద్ధాంతానికి, విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తినని, సీఎం వైఫల్యాలు, అసమర్థతను తనపైన రుద్దితే సహించబోనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రధానిని తానే ఒప్పించానని, రీజినల్ రింగ్ రోడ్డు తొలి ఫేజ్‌కు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అలాగే దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని గగ్గోలు పెడుతున్నారని, సీట్లు తగ్గిస్తామని కేంద్రం చెప్పిందా లేదా మోదీ, అమిత్ షా చెప్పారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులని, కేసీఆర్ కాంగ్రెస్‌తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ దగ్గర పనులు జరుగుతుంటే వెళ్లి రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు.

## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు




-మొదటిపేజీ తరువాయి

మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్ లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్ లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరయని అన్నారు రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.

## జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను అనుభవించిన మాలలు..



**హైదరాబాద్:** మాలలు జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎస్సీ కులాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులాలను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం.. ఎనిమిది మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగ మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అత్యంత విచారకరం: ఎమ్మెల్యే వంశీకృష్ణ**

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి.

# ఘనంగా బీఆర్ఎస్ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు







**రాజేంద్రనగర్,మార్చి 01** బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్,యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలను సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జహీర్ ఉద్దీన్ ఆధ్వర్యంలో శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసితమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం పేదప్రజలకు పంపిణీ చేశారు.కార్తీక్ రెడ్డి తన జీవితంలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహమ్మద్ జహీర్ ఉద్దీన్ ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో సులేమాన్ నగర్ డివిజన్ నాయకులు అబ్దుల్ రహ్మాన్,అదిరాల రవి కుమార్,సయ్యద్ అమీర్,మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడకై రాజకీయ జోక్యాన్ని అరికడదాం

**కార్మిక సంఘాల ఉనికి లేకుండా చేసేందుకు కేంద్రం లేబర్ కోడ్స్ సంస్థ భవిష్యత్తుకు యూనియన్లకు అతీతంగా పోరాడుదాం**

**సిఐటియు అధ్యక్షులు రాజిరెడ్డి**



**మందమర్రి,మార్చి 01( సూర్యరేఖ)** సింగరేణి సంస్థలో మితి మీరిన రాజకీయ జోక్యతో సంస్థ మనుగడకే ప్రమాదకరంగా మారిందని, యూనియన్లకు అతీతంగా అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడి సింగరేణి సంస్థను సంరక్షిద్దామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కోరారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 గనిపై శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ.. కార్మిక నియమావళిని అమలు చేయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్స్ తో కార్మిక సంఘాల మనుగడకే ప్రమాదం ఉన్నందున, కార్మిక యూనియన్లన్నీ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి యూనియన్ వ్యవస్థను కాపాడుకొని, రాజకీయ జోక్యం నుండి సంస్థను కాపాడి భవిష్యత్ తరాలకు సింగరేణి సంస్థ మనుగడ సాధించేలా అన్ని యూనియన్లు ఏకమై ముందుకు రావాలన్నారు. ఇప్పటికే రాజకీయ జోక్యంతో యాజమాన్యం సైతం ఎటు తేల్చుకోలేకపోతున్నదని, సంస్థ ఆర్థికంగా నష్టాల్లోకి పోయి ఖాయిలా పరిశ్రమగా మారే అవకాశం ఉన్నందున ప్రస్తుత కార్మిక గుర్తింపు సంఘం అన్ని యూనియన్లను సమన్వయం చేసుకుంటూ పోరాటానికి రూపకల్పన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిద్ధాంతపరంగా విధానాల పరంగా ఎన్ని వైరుధ్యాలు ఉన్న సంస్థ రక్షణ, కార్మికుల సంక్షేమం కొరకు యూనియన్లు ఏకమవ్వాలని కార్మిక వర్గాన్ని పరిశ్రమలను కాపాడుకోవాల్సిన అవసరం యూనియన్లకు ఎంతైనా ఉన్నందున కార్మికులందరూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు.కార్మిక సమస్యలపై యాజమాన్యాన్ని గెలిచిన సంఘాలను ప్రశ్నించకుండా కోడ్ ఆఫ్ డిసిప్లెన్ ను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష యూనియన్ లను అడ్డుకోవడం సరికాదన్నారు.సంస్థను కాపాడుకోవడానికి లేబర్ కోడ్ల వల్ల జరిగే ప్రమాదాన్ని కార్మికులకు వివరిస్తూ కార్మికులను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) సింగరేణి కార్మికుల సొంతింటి కళ సాకారంతో పాటు ఇతర అంశాలపై చేస్తున్న పోరాటాన్ని గుర్తించి,కాసిపేట్ 2 గనికి చెందిన కార్మికులు యూనియన్ లో చేరడానికి పదుల సంఖ్యలో స్వతహాగా ముందుకు వచ్చిన ధరన్,రాజేష్, వంశీకృష్ణ, యశ్వంత్,స్వామి,శ్రీకాంత్, జాకీర్,ప్రవీణ్,శ్రావణ్ లకు యూనియన్ కండువాకప్పి వేజ్ బోర్డు బుక్ అందించి, సాదరంగా యునియన్ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్,రాష్ట్ర నాయకులు అరేపల్లి రాజమౌళి, నరహరి రావు,సీనియర్ నాయకులు అలువాల సంజీవ్,ఫిట్ సెక్రటరీ బుద్దె సురేష్,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ధనిశెట్టి సురేష్,మైన్ కమిటీ సభ్యులు కనకం రమేష్,అర్గనైజర్ రాజ్ కుమార్, సురేష్,నాగరాజు, ప్రదీప్, మనోజ్, ప్రశాంత్, శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్,శ్రీకాంత్, శ్రావణ్, రాజేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరెట్ చేయాలి

**కరీంనగర్**

నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూడిఐడి కార్డు దరఖాస్తు. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ లు యూ.డి.ఐ.డి జనరేట్ చేయాలి. శనివారం నుంచి నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జారీ. యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయి. సోలార్ విద్యుత్ ప్లాంట్ల డి.పి.ఆర్. లను తయారు చేయాలి. యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సెర్ఫ్ సిఈఓ. ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని సెర్ఫ్ సీఈవో దివ్యదేవరాజన్ అన్నారు. శనివారం సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. సెర్ఫ్ సి ఈ ఓ దివ్యదేవరాజన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అంధులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు.



ఫిబ్రవరి 28,2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.చేయాలని సి ఈ ఓ సూచించారు.

## కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవిన వారు..

**పదేళ్లలో ఎస్ఎస్బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు.**

**గత పదేళ్లలో ఎస్ఎల్బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో.**

**హరీష్ రావును ప్రశ్నించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.**



**నాగర్‌కర్నూల్**

ఎస్ఎల్బిసి ప్రమాదంలో చిక్కుకుపోయిన వారిని వెలికి తీసేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్టింగ్ చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మనుషులు ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 5–8 మీటర్ల మట్టి దిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని.. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోందని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని పేర్కొన్నారు.పనులు వేగంగా జరగటం లేదని విమర్శిస్తున్నకొందరికి లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియదని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవ్వామని అంటున్న హరీశ్ రావు.. పదేళ్లలో ఎస్ఎస్బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎస్ఎల్బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో అని ఆయన అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లోనే లభించే అవకాశం ఉందని తెలిపారు.

## కమిషనర్ సీరియస్ వార్నింగ్

**హైదరాబాద్**



సివిల్ తగాదాలు సెటిల్ మెంట్లకు పాల్పడితే ఉపేక్షించం.కానిస్టేబుల్ నుంచి ఏసీపీ వరకు అందరిపై నిఘా,నెలలో ఏసీపీ ఐదుగురు ఇన్‌స్పెక్టర్‌లపై క్రమశిక్షణ చర్యలు. హైదరాబాద్ సిటీ పోలీస్ స్టేషన్‌లలో సివిల్ పంచాయతీలు చేసినా కాసుల కోసం కేసులను పక్కదారిపట్టించి సెటిల్‌మెంట్లకు పాల్పడినా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హెచ్చరించినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏసీపీల వరకు ప్రతి అధికారి పై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఇటీవల విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొడమే కాకుండా మహిళా పోలీసులపట్ల అసభ్యంగా మాట్లాడిన బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌హెచ్‌వో డీఐ,లపై బదిలీ వేటు వేశారు. ఒకరిని ట్రాఫిక్ విభాగానికి మరొకరిని మరో పోలీస్ స్టేషన్ డీఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ శ్రీధర్, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.

## అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలి

**హైదరాబాద్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటికి మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెల, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ అలేఖ్య పుంజాల తదితరులు హజరయ్యారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ షఫీ ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ, మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చ జరిగింది. పలు రాష్ట్రాల్లో మహిళా సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు.

## త్వరలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తొగుట**



మండలంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ ముందుకు సాగుతుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల కేంద్రంలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గత ఏడాది ప్రారంభించి ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. అలాగే ఈ ఏడాది కూడా పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేసారు.తొగుట మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల రైతులు పొద్దుతిరుగుడు ధాన్యాన్ని ఇక్కడికి తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులెవరు ప్రైవేటు వ్యాపారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే వరకు వేచి ఉండాలని సూచించారు.గత సంవత్సరం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతుల పక్షాన సొసైటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి,మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



## కడుపుబ్బ నవ్వించే 'మ్యాడ్ స్క్వేర్'

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నార్నే నితిన్ మాట్లాడుతూ "మ్యాడ్- 1కి అద్భుతమైన స్పందన లభించింది. ఈసారి మ్యాడ్-2 దానికి మించి ఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా నవ్వుతారు సినిమా చూస్తూ"అని అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "మంచి సినిమా తీశాము. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాము. రెండు గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోవడానికి ఈ సినిమాకి రండి. స్నేహితులతో కలిసి మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి"అని పేర్కొన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ "మ్యాడ్ సినిమాను మీరందరూ చూసి ఎంజాయ్ చేశారు. 'మ్యాడ్ స్క్వేర్' అయితే దానికి పది రెట్లు ఉంటుంది.

## సినిమాలంటే ప్రేమ.. రీఎంట్రీ ఇస్తానంటున్న రంభ!

అందం, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసిన సీనియర్ హీరోయిన్ రంభ రీఎంట్రీకి రెడీ అవుతోంది. చాలాకాలంగా సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె ఎట్టకేలకు కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఓ వార్త ఫిల్మీదునియాలో తెగ చక్కర్లు కొడుతోంది. సినిమా అంటే నాకెంతో ప్రేమ. వెండితెరకు తిరిగి రావడానికి ఇదే సరైన సమయం అనిపిస్తోంది. పర్ఫామెన్స్‌కు ప్రాధాన్యత ఉండే పాత్రల్ని ఎంపిక చేసుకోవాలనుకుంటున్నాను. కొత్త తరహా పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించేందుకు ఎదురుచూస్తున్నా.. అని రంభ పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే 2023లోనూ రంభ కమ్‌బ్యాక్ ఇస్తున్నట్లు చెప్పింది. కానీ ఏ సినిమాలోనూ కనిపించనేలేదు. ఈసారైనా ఆమె చెప్పింది నిజమైతే బాగుండంటున్నారు అభిమానులు. మరి ఎలాంటి రోల్‌తో రంభ రీఎంట్రీ ఇస్తుందో చూడాలి!

**రంభ జర్నీ..**

రంభ అసలు పేరు విజయలక్ష్మి. అమృత అనే పేరును స్క్రీన్ నేమ్‌గా మార్చుకుంది. ఆమె నటించిన మొదటి చిత్రం ఆ ఒక్కటి అడక్కు. ఇందులో ఆమె పేరు రంభ. తర్వాతి కాలంలో ఆమె రంభగానే కంటిన్యూ అయిపోయింది. తొలి ముద్దు, బంగారు కుటుంబం, ముద్దుల ప్రియుడు, హిట్లర్, అల్లుడా మజాకా!, బావగారు బాగున్నారా?, బొంబాయి ప్రియుడు, గణేష్, మూడుముక్కలాట.. ఇలా అనేక చిత్రాల్లో నటించింది. కన్నె పిట్టరో కన్ను కొట్టరో.. వంటి ఐటం సాంగ్స్‌లోనూ తళుక్కుమని మెరిసింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళ, హిందీ, కన్నడ, బెంగాలీ భాషల్లోనూ అనేక సినిమాలు చేసింది. ఆమె నటించిన చివరి చిత్రం ద ఫిలింస్టార్ (2011లో వచ్చిన మలయాళ మూవీ). 2010లో బిజినెస్‌మెన్ ఇంద్రకుమార్ పద్మనాథన్‌ను పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. వివాహం తర్వాత సినిమాలకు గుడ్‌బై చెప్పిన ఆమె కెనడాలో సెటిలైంది. కొంతకాలం తర్వాత బుల్లితెరపై తళుక్కుమని మెరిసింది. పలు డ్యాన్స్ రియాలిటీ షోలకు జడ్జిగా వ్యవహరించింది.





## నేనే అత్యధిక సినిమాలు చేశాను

ఎన్నో అడ్డంకులు అవహేళనలు ఎదుర్కొని తాను ఈ స్థాయికి వచ్చానని హాస్యనటుడు బ్రహ్మానందం తెలిపారు. తనకు మా నాన్న నేర్పిన మంచి మాటలు, మంచి పద్ధతులతో వచ్చాను కాబట్టి ఇవాళ ఒక పద్మశ్రీ, ఒక డాక్టరేట్, ఒక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీతగా మీ ముందు ఉన్నానని వివరించారు. వరంగల్ నగరంలోని నిట్ లో స్ప్రింగ్ స్ప్రీ 2025 జరిగిన మహోత్సవం కార్యక్రమంలో హాస్యనటుడు బ్రహ్మానందం ప్రసంగించారు. బ్రహ్మానందం హలో అనగానే విద్యార్థులు కేరింతలతో హోరెత్తించారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు ఎదురైన మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తాను కాలేజీలో లెక్చరర్ గా పని చేశానని, లక్ష్యం పెట్టుకున్న సాధించేటపప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని సూచించారు. కృషి, పట్టుదలతోనే తాను ఈ స్థాయికి వచ్చానని, జీవితంలో ఎక్కడా రాజీపడకుండా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. 'నా అన్ని అత్యధిక సినిమాలు చేసినవాడు ఈ ప్రపంచంలోనే ఎవడూ లేడు' అని బ్రహ్మానందం పేర్కొన్నారు.



## అల్లుఅర్జున్ కొత్త సినిమా ఎందుకు లేటు

పుష్ప 2 ది రూల్ విడుదలై మూడు నెలలు గడిచిపోయింది. ఇకపై వేగంగా సినిమాలు చేస్తానని చెప్పిన అల్లు అర్జున్ స్టేట్ మెంట్ కి భిన్నంగా ఇప్పటిదాకా కొత్త ప్రాజెక్టు స్టార్ట్ కాలేదు. నిన్న మ్యాడ్ స్క్వేర్ మీడియా మీట్ లో నిర్మాత నాగవంశీ 2025 ద్వితీయార్థంలో బన్నీ త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్యాన్ ఇండియా మూవీ మొదలవ్వొచ్చని చూచాయగా చెప్పారు తప్పించి కాన్ఫిడెంట్ గా అనలేదు. అంటే స్క్రిప్ట్, ప్రీ ప్రొడక్షన్ కి మరింత ఎక్కువ సమయం పడుతుందని క్లారిటీ ఇచ్చినట్టే. దీనికన్నా ముందు కోలీవుడ్ దర్శకుడు అట్లీతో ఐకాన్ స్టార్ ఓ భారీ చిత్రాన్ని లాక్ చేసుకున్న సంగతి నెల రోజుల నుంచి చక్కర్లు కొడుతూనే ఉంది. కానీ అఫీషియల్ అనౌన్స్ మెంట్ రాలేదు. ఎందుకు లేటవుతోందనే దాని మీద అంతర్గత వర్గాల నుంచి కొంత సమాచారం అందుతోంది. అట్లీ బన్నీ కాంబోని గీత ఆర్ట్స్ %-% సన్ పిక్చర్స్ కలిసి నిర్మించాలనేది ప్రాథమికంగా జరిగిన ఒప్పందం. అయితే హీరో (150) , దర్శకుడు (100) ఇతర తారాగణం రెమ్యునరేషన్లకే మూడు వందల కోట్లకు పైనే ఖర్చవుతుందనే లెక్క నిర్మాణ సంస్థలకు షాక్ కి గురి చేసిందట. ఇది కాకుండా ప్రొడక్షన్ కు ఎంత లేదన్నా రెండు వందల కోట్లు పక్కన పెట్టాల్సి ఉంటుంది. అంటే మొత్తం ప్రాజెక్టు ఖరీదు మొదటి స్టేజిలోనే అయిదు వందల మార్కు దాటేసింది. ఇక్కడే వచ్చింది మెలిక. పుష్ప 1800 కోట్లు వసూలు చేసింది కాబట్టి అయిదారు వందలు పెడితే సులభంగా వర్కౌట్ అవుతుందని బయటి వాళ్లకు అనిపించవచ్చు. కానీ పుష్పకు అల్లు అర్జున్ ఇమేజ్ తో సమానంగా పుష్ప బ్రాండ్ బిజినెస్, ఓపెనింగ్స్ తీసుకొచ్చింది.

## ఒక్క ఏడాదిలోనే 8 బ్లాక్ బస్టర్ సినిమాలు ఇచ్చిన హీరోయిన్



సినీరంగంలో ఎవరైనా ఎప్పుడు విజయం సాధిస్తారో చెప్పలేము. కొన్నేళ్లు కష్టపడిన పనిచేసినప్పటికీ అదృష్టం కలిసిరాని తారలు చాలా మంది ఉన్నారు. మరికొందరు మాత్రం మొదటి సినిమాతోనే పాపులర్ అయినవారు ఉన్నారు. కానీ ఫస్ట్ మూవీ సక్సెస్ అయినప్పటికీ ఆ తర్వాత అదే క్రేజ్ కంటిన్యూ చేసేవాళ్లు చాలా తక్కువ ఉన్నారు. కానీ ఈ హీరోయిన్ గురించి మీకు తెలుసా.. ? ఒక్క ఏడాదిలోనే ఏకంగా 8 బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలను అందించింది. ఇప్పటికీ ఆమె పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. ప్రస్తుతం ఆమె వయసు 52 సంవత్సరాలు. ఇప్పటికీ ఇండస్ట్రీలో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఆమె మరెవరో కాదండి.. సీనియర్ హీరోయిన్ రవీనా టాండన్. 1994లో బాక్సాఫీస్ ను ఏలింది చెప్పుకోవచ్చు. రవీనా టాండన్ మొదటి చిత్రం 'పథర్ కే ఫూల్'. ఈ సూపర్ హిట్ చిత్రం ద్వారా పాపులర్ అయ్యింది. ఆ తర్వాత 1994లో మోహ్రా సినిమాలో కనిపించింది. అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి, నసీరుద్దీన్ షా కూడా ఈ చిత్రంలో నటించారు. గోవింద నుండి అక్షయ్ వరకు సినీరంగంలోని స్టార్స్ అందరి సరసన నటించింది. నటి రవీనా టాండన్ నటించిన 8 చిత్రాలు ఒక సంవత్సరంలో భారీ వసూళ్లు సాధించాయి. 1995లో రవీనా, షారుఖ్ కలిసి జమానా దీవానా అనే సినిమాలో నటించారు. యష్ చోప్రా షారుఖ్, రవీనాలను డర్ చిత్రంలో నటించాలని అనుకున్నాడు. కానీ ఈ సినిమా కోసం నటి రవీనాకు ఆ దుస్తులు నచ్చలేదని చెబుతున్నారు. దీని తరువాత, నటి జూహి చావ్లా ఆ పాత్రను పోషించింది. నివేధికల ప్రకారం ఆమె ఆస్తులు రూ.166 కోట్లు. 2004లో ఆమె నిర్మాత అనిల్ తడానీని వివాహం చేసుకుంది. ప్రశాంత్ నీల్, యష్ కాంబోలో వచ్చిన కేజీఎఫ్ 2 చిత్రంలోనూ కనిపించింది రవీనా.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,